## క్లుప్తంగా

### కాంగ్రెస్‌లో చేరిక

**ఖమ్మంరూరల్‌:** మండలంలోని ఆరెంపులకు చెందిన పలువురు బీఆర్‌ఎస్‌ శ్రేణులు మండల కాంగ్రెస్‌ నాయకుడు బండి జగదీష్‌ ఆధ్వర్యాన గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి మంత్రి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఎస్‌కె.దావూద్‌, పి.రమణ, ఎస్‌కె.మాలి, పఠాన్‌, మల్సూర్‌, కరీం, యాకూబ్‌పాషా తదితరులు ఉన్నారు.

### కుష్ఠు వ్యాధిపై అవగాహన



మందులు అందిస్తున్న డీఎంహెచ్‌ఓ

**ఖమ్మంరూరల్‌:** మండలంలోని ఏదులాపురం శివారు లెప్రసీ కాలనీలో నేషనల్‌ లెప్రసీ ఇరాడికేషన్‌ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం కుష్ఠు వ్యాధిపై డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్‌ కళావతిబాయి అవగాహన కల్పించారు. అనంతరం వ్యాధిగ్రస్తులకు మందులు అందించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ సైదులు, పారామెడికల్‌ ఆఫీసర్‌ భోజ్యానాయక్‌, డిప్యూటీ పారామెడికల్‌ ఆఫీసర్‌ యుగంధర్‌, నోడల్‌ పర్సన్‌ సుధాకర్‌, ఆశాలు లత, అన్నామని తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్‌ను కలిసిన టీడీజేఏసీ నాయకులు

**నేలకొండపల్లి:** ఖమ్మం ప్రధాన ఆస్పత్రి వద్ద పార్కింగ్‌ లీజ్‌ను తమకు కేటాయించాలని టీడీజేఏసీ చైర్మన్‌ పీ.వీ.చలమయ్య కలెక్టర్‌ను కోరారు. ఈమేరకు గురువారం ఖమ్మంలో కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. దివ్యాంగుల్లో ఎవరు ఎక్కువగా సేవలు అందించారో వారికే ఇవ్వాలని కోరారు. అలాగే నేలకొండపల్లిలో దివ్యాంగుడు చందర్‌రావు ఏర్పాటు చేసిన చిరు వ్యాపారాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ వెన్నపూసల సీతారాములు, సంఘం నాయకులు వీరన్న, వెంకటేశ్వర్లు, నాగలక్ష్మి, పుల్లయ్య, బాబు, బిక్షం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన బార్‌ అధ్యక్షుడు

**ఖమ్మంలీగల్‌:** హైకోర్టు న్యాయమూర్తి తిరుమలాదేవిని గురువారం హైదరాబాద్‌లోని హైకోర్టులో ఖమ్మం జిల్లా బార్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆమెకు బొకే అందజేశారు.

### తాత్కాలిక రేషన్‌ షాప్‌ ఏర్పాటు

**ఖమ్మంరూరల్‌:** మండలంలోని ఏదులాపురం శివారు వరంగల్‌ క్రాస్‌రోడ్‌లోని లెప్రసీ కాలనీలో గురువారం తాత్కాలికంగా రేషన్‌షాప్‌ను తహసీల్దార్‌ పి.రాంప్రసాద్‌ ఏర్పాటు చేశారు. గత నెలలో కలెక్టర్‌ లెప్రసీ కాలనీకి రాగా అక్కడి వారు తమకు రేషన్‌ సరుకులు తెచ్చుకోవడానికి రెండు కిలోమీటర్లు దూరం వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తోందని, రేషన్‌ షాప్‌ కావాలని కోరారు. దీంతో కలెక్టర్‌ ఆదేశాల మేరకు అధికారులు షాప్‌ను ఏర్పాటు చేశారు. ఏపీఓ శ్రీదేవి, స్థానికులు పాల్గొన్నారు.

### పార్టీ బలోపేతానికి కృషి..

**నేలకొండపల్లి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్‌ పిలుపునిచ్చారు. మండలంలోని చెరువుమాధారంలో గురువారం నిర్వహించిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌ పార్టీ వైఫల్యాలను ఇంటింటికి చేరవేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటేలా ప్రతీ కార్యకర్త అహర్నిశలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్‌ మోహినుద్దీన్‌, తొగాటి నాగచారీ, కొండా హర్ష, కంటు లక్ష్మీనారాయణ, బోళ్ల వెంకటేశ్వర్లు, కొండా ధనమూర్తి, మూడు రమేష్‌ పాల్గొన్నారు.

### దివ్యాంగుడికి కృత్రిమ కాలు అందజేత

**నేలకొండపల్లి:** మండలంలోని నాచేపల్లిలో చిలకల కృష్ణ అనే దివ్యాంగుడికి అమ్మ చారిటబుల్‌ ట్రస్ట్‌, చేతన ఫౌండేషన్‌ సంయుక్త సహకారంతో కృత్రిమ కాలును అందించారు. శుక్రవారం ట్రస్ట్‌ సభ్యులు బాధితుడి ఇంటికి వెళ్లి అందించి పరామర్శించారు.

### విద్యుత్‌ సరఫరా బంద్‌

**ఖమ్మంరూరల్‌:** మండలంలోని వరంగల్‌ క్రాస్‌రోడ్‌ సబ్‌స్టేషన్‌ పరిధిలోని 11కేవీ ఇండస్ట్రియల్‌ 1, 2 ఫీడర్లు మరమ్మతుల కారణంగా గురువారం విద్యుత్‌ సరఫరా బంద్‌ ఉంటుందని ఏఈ ప్రభాకర్‌ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు గుర్రాలపాడు పరిధిలోని ఇండస్ట్రియల్‌ ఏరియాల్లో విద్యుత్‌ ఉండదని, వినియోగదారులు, వ్యవసాయదారులు సహకరించాలని కోరారు.

# అదుపు తప్పుతున్నాయ్‌..



నాయుడుపేట వద్ద ఖమ్మం-వరంగల్‌ ప్రధాన రహదారి

**ప్రమాదాలకు నిలయంగా వరంగల్‌ రోడ్డు**

- గుంతలు, ఎత్తు పల్లాలతో ప్రమాదాలు
- మరమ్మతులు చేపట్టని యంత్రాంగం
- ప్రమాదకరంగా రాత్రి ప్రయాణం
- పట్టించుకోని అధికారులు

**ఖమ్మంరూరల్‌:** పేరుకు ఖమ్మం-వరంగల్‌ ప్రధాన రహదారి.. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తుంటాయి. ఆంధ్రా, ఒడిషా నుంచి హైదరాబాద్‌, వరంగల్‌, కరీంనగర్‌ అటు నుంచి మహారాష్ట్ర, ఢిల్లీ వెళ్లే పెద్ద పెద్ద వాహనాలతో ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. అంతే కాక ఖమ్మం పరిసర గ్రామాలు, మహబూబాబాద్‌ జిల్లాలోని గ్రామాల నుంచి కూడా చాలా మంది ద్విచక్రవాహదారులు వివిధ పనుల నిమిత్తం ఖమ్మం వచ్చిపోతుంటారు. అయితే ఈ రోడ్డుపై పడిన గుంతలు, ఎత్తు పల్లాలతో ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ గాయాలపాలవుతున్నారు. రోజుకు వేల సంఖ్యలో భారీ వాహనాలు ప్రయాణిస్తుండడంతో తారు ఉబ్బి ఎత్తుపల్లాలుగా తయారైంది. చూడడానికి బాగానే కనిపిస్తున్నా.. దగ్గరకు వెళ్లే వరకూ అవి కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు.

**నాణ్యత పాటించకనే..**

నిత్యం ఇలాంటి సంఘటలు జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ విషయమై పలువురు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. ఎవరూ స్పందించడంలేదని వాహనదారులు వాపోతున్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్డు నిర్మాణం చేస్తున్నా, రోడ్డు వేసిన కొద్ది రోజులకే గుంతలు పడడం, మరమ్మతులకు గురికావడం పరిపాటిగా మారింది. దీనికి ప్రధాన కారణం సంబంధిత కాంట్రాక్టర్‌ పనులు నాణ్యతగా చేయకపోవడం, పనులు జరిగే సమయాన అధికారుల పర్యవేక్షణ చేయకపోవడంతో ఇష్టానుసారంగా పనులు జరుగుతున్నాయన్నా ఆరోపణలున్నాయి. ఏది ఏమైనా రోడ్డుపై పడిన గుంతలు, ఎత్తు పల్లాలను సరి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**కనిపించని ఎత్తుపల్లాలు..**

ప్రధానంగా కరుణగిరి నుంచి గొల్లగూడెం వరకు, ఏదులాపురం క్రాస్‌రోడ్‌ నుంచి మద్దులపల్లి వరకు ఉన్న రోడ్డు ఎత్తుపల్లాలతో మరీ అధ్వానంగా మారింది. రాత్రి సమయాల్లో ప్రయాణాలు మరింత ప్రమాదకంగా తయారయ్యాయి.

- గత ఆగస్టులో నాయుడుపేట రోడ్డులో గుంతలు కనిపించక అందులో పడి ఓ ద్విచక్రవాహనదారుడికి తీవ్ర గాయాలయ్యాయి.
- నెల రోజుల క్రితం ఏదులాపురం క్రాస్‌రోడ్‌ వద్ద తారు ఉబ్బి ఉండడంతో ఓ ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడడంతో కూసుమంచి మండలానికి చెందిన దంపతులిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.
- ఆరునెలల క్రితం కరుణగిరి వద్ద ఖమ్మానికి చెందిన ఓ వ్యక్తి బైక్‌ అదుపుతప్పి కింద పడడంతో తీవ్ర గాయాలై మృతి చెందాడు. ఇలా చెప్పుకుంటూపోతే రోడ్డుపై ఏర్పడిన ఎత్తుపల్లాలతో తరచుగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

## రోడ్ల వెంట వ్యర్థాలు వేయొద్దు



రహదారి వెంట సామగ్రి వేసిన వారికి జరిమానా విధిస్తున్న అసిస్టెంట్‌ కమిషనర్‌ షఫీవుల్లా

**ఖమ్మంమయూరిసెంటర్‌/ఖమ్మం సహకారనగర్‌:** భవన నిర్మాణదారులు సామగ్రిని రహదారుల వెంట వేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని కలెక్టర్‌ ముజమ్మిల్‌ ఖాన్‌ హెచ్చరించారు. వైరా రోడ్డులోని పలుచోట్ల రాడ్లు, ఇసుక తదితర నిర్మాణ సామగ్రి వేయడాన్ని గుర్తించిన ఆయన కేఎంసీ అధికారులకు సూచనలు చేశారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు వైరా రోడ్డులో మెటీరియల్‌ రహదారుల వెంట వేసిన, రోడ్డుపైనే పనులు చేయిస్తున్న యజమానులకు జరిమానా విధించారు. మొత్తంగా 9మందికి రూ.17వేల జరిమానా విధించగా, జయనగర్‌కాలనీలో ఓ ఇంటి నుంచి సెప్టిక్‌ ట్యాంక్‌ వ్యర్థాలు డ్రెయినేజీలో కలుస్తుండడంతో యజమానికి రూ.10 వేల జరిమానా విధించినట్లు అసిస్టెంట్‌ కమిషనర్‌ షఫీవుల్లా తెలిపారు.

**ప్రత్యేక డ్రైవ్‌..**

**ఖమ్మంమయూరిసెంటర్‌:** నగరంలో పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్‌ కొనసాగుతుంది. గురువారం కేఎంసీలో 33వ, 51వ, 56వ, 4వ, 11వ, 24వ డివిజన్లలో గ్యాంగ్‌వర్క్‌ నిర్వహించారు. ప్రతీ డివిజన్‌లో 20 మంది చొప్పున కార్మికులను ఈ పనులకు కేటాయించారు. అసిస్టెంట్‌ కమిషనర్‌, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పర్యవేక్షించారు.

### అక్రమ కేసులు ఎత్తివేయాలి

**కామేపల్లి:** ఆదివాసీల కుటుంబాలపై అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలని తుడుందెబ్బ ఖమ్మం జిల్లా వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కల్తీ రాంప్రసాద్‌ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. బండిపాడు గ్రామంలో ఆదివాసీ కుటుంబం అక్రమంగా మద్యం విక్రయిస్తుందని ఎక్సైజ్‌ అధికారులు రాత్రివేళ దాడి చేసి కొట్టడం, బెదిరింపులకు పాల్పడి వారిపై ఎక్సైజ్‌ అధికారులు కేసు పెట్టడం సరికాదన్నారు. లేనిపక్షంలో ఎక్సైజ్‌ అధికారులపై ఫిర్యాదు చేసి చట్టబద్ధమైన హక్కుల కోసం పోరాడుతామన్నారు. నాయకులు ఈసం భాస్కర్‌, పట్టణ నాగేశ్వరరావు, ఈసాల వెంకన్న, మోకాళ్ల రమేశ్‌ పాల్గొన్నారు.

### కరాటే పోటీల్లో ప్రతిభ



గెలుపొందిన అవార్డులతో విద్యార్థులు

**ఖమ్మం స్పోర్ట్స్‌:** నగరంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సైదులు కరాటే స్కూల్‌ విద్యార్థులు ప్రతిభ చాటుకున్నారు. స్పారింగ్‌ విభాగంలో శ్రీజిత్‌, శ్రీహాస్‌, సూర్య, లిఖిత, రేవన్స్‌, జైసికా, దీక్షిత్‌, అకాష్‌, రామకృష్ణ, నివాస్‌, సందీప్‌, నితిన్‌, రాకేష్‌లు పతకాలు సాధించగా.. కటాస్‌ విభాగంలో వివ, నివాస్‌, ధీరజ్‌, లిఖిత్‌, శివనాగసాయి, హాసిని, రాకేష్‌, భరత్‌సాయిలు ప్రథమస్థానంలో నిలవగా గ్రాండ్‌ చాంపియన్‌గా ఎస్‌.కె.రీజహర్‌ నిలిచాడు. ఈమేరకు కరాటే మాస్టర్‌ గోపతి సైదులు, న్యూ విక్టరీ టాలెంట్‌ స్కూల్‌ కరస్పాండెంట్‌ బొల్లా మోహన్‌రెడ్డి, బొల్లా రమేష్‌రెడ్డిలు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

### సంఘం అభివృద్ధికి కృషి

**ఖమ్మంమయూరిసెంటర్‌:** కమ్మ మహాజన సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని సంఘ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొల్లు రఘు సత్యనారాయణ, చావా రాము అన్నారు. కమ్మ మహాజన సంఘం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరగగా గురువారం ఎన్నికల అధికారులు వారికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఖమ్మంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీతో కలిసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడారు. ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు కర్నాటి రమాదేవి, జాయింట్‌ సెక్రటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి నిర్మలాకుమారి, కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, నాగేశ్వరరావు, స్వరూపరాణి, సత్యనారాయణ ప్రసాద్‌, భూమేశ్వరరావు, నవీన్‌ కుమార్‌, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

### హామీలు అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

**కామేపల్లి:** కాంగ్రెస్‌ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని సీపీఐ ఎంఎల్‌ న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్‌ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. గురువారం మండలంలోని ముచ్చర్లలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ప్రకటించిన నాలుగు పథకాల్లో అధికార పార్టీ నాయకుల జోక్యంతో అనర్హులకు పథకాలు అందించారని, పంటలకు గిట్టుబాటు ధరలు లేక అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ప్రజా సంపదను లూటీ చేయడమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి పాలన కొనసాగుతుందన్నారు. ఈ నెల 20న హైదరాబాద్‌లో పార్టీ ఆధ్వర్యాన జరిగే చలో హైదరాబాద్‌ కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్‌ ఖాసీం, వై.ప్రకాశ్‌, లక్ష్మక్క, మోహన్‌రావు, షేక్‌ సుబహాన్‌, ఖాసీంఖాన్‌, వీవీరావు, కోయల శ్రీను, శ్రీనివాసరెడ్డి, కిషన్‌, మస్తాన్‌ తదితరులు పాల్గొన్నారు.

### ఇండియన్‌ ఆర్ట్‌ అండ్‌ క్రాఫ్ట్‌ షాపింగ్‌ ఫెస్టివల్‌




షాపింగ్‌ ఎక్స్‌పోలో ప్రదర్శించిన వస్తువులు

**ఖమ్మంగాంధీచౌక్‌:** నగరంలోని ఇల్లెందు రోడ్‌లో ఎస్‌ఆర్‌అండ్‌బీజీఎన్‌ఆర్‌ కాలేజీ మైదానంలో విశిష్టమైన కలెక్షన్లతో ఇండియన్‌ ఆర్ట్‌ అండ్‌ క్రాఫ్ట్‌ షాపింగ్‌ ఫెస్టివల్‌ నిర్వహిస్తున్నారు. జనవరి 27న ప్రారంభించిన ఈ షాపింగ్‌ ఫెస్టివల్‌ ఫిబ్రవరి 23 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. 50 వేలకు పైగా వెరైటీలు లభిస్తుండగా.. జ్యుయలరీ, రాజస్థానీ చెప్పులు, బనారస్‌, చాందినీ, వెస్ట్‌ బెంగాల్‌ కంతా చీరలు, పెయింటింగ్స్‌, లక్నో ఎంబ్రాయిడరీ, కుర్తాలు, కార్పెట్లు, ముత్యాలు, బెడ్‌ షీట్స్‌, కశ్మీరీ, బాగల్‌ పూరి సిల్క్‌ అండ్‌ డ్రెస్‌ మెటీరియల్‌, రాజస్థానీ గాజులు, టెర్రాకోట ఉడెన్‌ ఫర్నిచర్‌, అనేక రకాల హ్యాండీక్రాఫ్ట్‌ అండ్‌ హ్యాండ్లూమ్‌ వస్తువులు విక్రయిస్తున్నారు. డెబిట్‌, క్రెడిట్‌ కార్డుల కొనుగోళ్లపై 5 శాతం డిస్కౌంట్‌ ఇస్తున్నారు.

### కరపత్రాల ఆవిష్కరణ

**ఖమ్మం మామిళ్లగూడెం:** చలో హైదరాబాద్‌ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గురువారం ఖమ్మం లెనిన్‌నగర్‌లోని సీపీఐ(ఎంఎల్‌)న్యూడెమోక్రసీ కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్‌ న్యూడెమోక్రసీ ఖమ్మం నగర కార్యదర్శి పాముల మోహన్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు ఎందుకు గుర్తుకురావడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్‌ న్యూడెమోక్రసీ నగర సహాయ కార్యదర్శి షేక్‌ సుబహాన్‌, నగర నాయకులు గోని మోహన్‌రావు, మురళి, మాధవరావు, పరకాల లక్ష్మి, సంగమ్మ, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతిలో అధిక దిగుబడులు



పెసర పంటను పరిశీలిస్తున్న అధికారి

**రఘునాథపాలెం:** యాసంగిలో పెసర పంటసాగు రైతులు యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరరెడ్డి సూచించారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో పెసర పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర వాటిపై అవగాహన కల్పించారు. మండలంలో సుమారు 600 ఎకరాల్లో పెసర పంటను సాగు చేయగా మారుకా మచ్చల పురుగు(గూడు పురుగు) ఉధృతి గమనించామన్నారు. దీని నివారణకురీమాన్‌, యాంప్లిగో, ప్లాత్రా పురుగు మందులను 10రోజుకోసారి ఒక్కొక్కటిగా పిచికారీ చేయాలని సూచించారు.

## ఫుట్‌బాల్‌ క్రీడాకారులకు వసతులు

**వీ.వీ.పాలెం పాఠశాలను పరిశీలించిన కలెక్టర్‌ ముజమ్మిల్‌ఖాన్‌**



వీ.వీ.పాలెం పాఠశాల మైదానంలో వసతులపై ఆరా తీస్తున్న కలెక్టర్‌ ముజమ్మిల్‌ఖాన్‌

**రఘునాథపాలెం:** రఘునాథపాలెం మండలం వీ.వీ.పాలెంలోని పాఠశాల మైదానంలో ఫుట్‌బాల్‌ క్రీడాకారుల సాధనకు అవసరమైన వసతులు కల్పించాలని కలెక్టర్‌ ముజమ్మిల్‌ ఖాన్‌ అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యార్థులు ఇటీవల సీఎం కప్‌ ఫుట్‌బాల్‌ టోర్నీలో విజేతలుగా నిలవగా కలెక్టరేట్‌లో గురువారం కలవడంతో అభినందించారు. అనంతరం వారి వినతి మేరకు ఆయన పాఠశాల, ఫుట్‌బాల్‌ మైదానాన్ని పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులు ప్రాక్టీస్‌ చేసేలా నెట్ల ఏర్పాటు, చదును చేయించడమే కాక పిచ్చిమొక్కలు తీయించాలని సూచించారు. అలాగే, మురుగునీరు రాకుండా డ్రెయిన్‌ నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని తెలిపారు. డీవైఎస్‌ఓ టి.సునీల్‌కుమార్‌రెడ్డి, హెచ్‌ఎం శ్రీమన్నారాయణ, పీఈటీ ఆదర్శకుమార్‌, కోచ్‌ మాధురి తదితరులు పాల్గొన్నారు.

- **ఖమ్మంసహకారనగర్‌:** రాష్ట్ర ఉద్యానశాఖ ఈనెల 4న నిర్వహించిన గార్డెనింగ్‌ ఫెస్టివల్‌లో ఖమ్మం కలెక్టరేట్‌కు ఉత్తమ గార్డెనింగ్‌ అవార్డు ప్రకటించారు. ఈమేరకు ట్రోఫీతో అధికారులు కలెక్టర్‌ను గురువారం కలవగా అభినందించారు. జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వీ.మధుసూదన్‌, సెరికల్చర్‌ డీడీ ముత్యాల రావు, ఉద్యోగులు వి.అనితశ్రీ, సి.అపర్ణ, హసీనా పాల్గొన్నారు. అలాగే, ఉమ్మడి జిల్లా ప్రాంతీయ ఇంటెలిజెన్స్‌ అధికారి రామోజీ రమేష్‌ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇంటెలిజెన్స్‌ డీఎస్పీ యు.వెంకన్నబాబు, ఇన్‌స్పెక్టర్లు సీహెచ్‌.శ్రీనివాసరావు, ప్రసాదరావు, ఏఎస్సై శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## తీర్థాల జాతరకు ఏర్పాట్లు పూర్తి చేయాలి



మాట్లాడుతున్న ఆర్‌డీఓ నర్సింహారావు

**ఖమ్మంరూరల్‌:** ఈనెల 27న జరిగే తీర్థాల జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆర్‌డీఓ నర్సింహారావు అన్నారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మెలగాలని, ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, స్నానాలకు అవసరమైన నీరు, విద్యుత్‌ తదితర సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీ అధికారులు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా బస్సులను నడపాలని, భక్తుల స్నానఘట్టాల వద్ద గజ ఈతగాళ్లను ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్‌ పి.రాంప్రసాద్‌, ఎంపీడీఓ కుమార్‌, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వినతులు..

**● పోస్టులు పెంచాలి..**





ఆందోళన చేస్తున్న నాయకులు, ఏఎన్‌ఎంలు

**ఖమ్మం మామిళ్లగూడెం:** ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మల్టీపర్పస్‌ హెల్త్‌ వర్కర్‌ (ఫీమేల్‌) పరీక్ష నోటిఫికేషన్‌లో పోస్టులు పెంచాలని రెండో ఏఎన్‌ఎంలు ఏఐటీయూసీ ఆధ్వర్యాన గురువారం జిల్లా వైద్యాధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కార్పొరేటర్‌ బీజీ క్లైమెంట్‌ మాట్లాడుతూ.. పోస్టులను పెంచడంతో పాటు పరీక్షకు అర్హతలేని వారికి రూ.10 లక్షల రిటైర్మెంట్‌ బెనిఫిట్‌, వంద శాతం గ్రాస్‌ శాలరీ ఇవ్వాలని, పీఆర్సీ బకాయిలు చెల్లించాలని డిమాండ్‌ చేశారు. యూనియన్‌ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తోట రామాంజనేయులు మాట్లాడుతూ.. వీరి సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17 నుంచి నిరవధిక సమ్మె నిర్వహిస్తామన్నారు. పీహెచ్‌సీలో ఓపీ ఏఎన్‌ఎం, యూపీహెచ్‌సీలలో ప్రతీ సబ్‌ సెంటర్‌లో కాంట్రాక్ట్‌ ఏఎన్‌ఎంతో పాటు రెగ్యులర్‌ ఏఎన్‌ఎంను నియమించడం ద్వారా 2వేల పోస్టులు పెరిగే అవకాశం ఉందన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డీఎంహెచ్‌ఓకు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ రావి శివరామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర రెండో ఏఎన్‌ఎంల సంఘం (ఏఐటీయూసీ) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం నాగేశ్వమ్మ, ఉపాధ్యక్షురాలు ధనలక్ష్మి, సునీత, సహాయ కార్యదర్శులు సత్యవతి, హేమా, నాగమణి, రమాదేవి, కృష్ణవేణి, మాణిక్యమ్మ, నిర్మల, సునీత తదితరులు పాల్గొన్నారు.

**● మీసేవా యాప్‌ను సరిచేయాలి..**

**ఖమ్మంసహకారనగర్‌:** ఖజానా శాఖలో అట్టహాసంగా ప్రారంభించిన మీ సేవా యాప్‌ సరిగా పనిచేయక పెన్షనర్లు ఇబ్బందులు పడుతున్నారని, సత్వరమే యాప్‌ను సరిచేయాలని కోరుతూ గురువారం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్‌జీపీఏటీ) ఆధ్వర్యాన ఖజానాశాఖ ఉప సంచాలకుడు ఎస్‌వీఎస్‌ నరసింహంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా యూనిట్‌ అధ్యక్షుడు పరిశపుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్‌ మాట్లాడుతూ.. సాంకేతిక సమస్యల పేరుతో నవంబర్‌ నుంచి జనవరి వరకు వందలాదిమంది పెన్షనర్లు తమ లైఫ్‌ సర్టిఫికెట్లు సమర్పించలేకపోయారన్నారు. కనపర్తి వెంకటేశ్వర్లు, భాస్కరాచారి, పెదమళ్ల సత్యనారాయణ, ఊడుగు వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాస్‌ ఉన్నారు.

**● ఇంటి పన్ను రద్దు చేయాలి..**

**ఖమ్మంమయూరిసెంటర్‌:** గతేడాది వచ్చిన మున్నేరు వరద ప్రభావతి ప్రాంతాల ఇళ్లకు ఈ ఆర్థిక సంవత్సరం ఇంటి పన్ను రద్దు చేయాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు యర్రా శ్రీకాంత్‌, ఖమ్మం డివిజన్‌ కార్యదర్శి వై.విక్రమ్‌ ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు గురువారం సీపీఎం ఖమ్మం డివిజన్‌ కమిటీ ఆధ్వర్యాన కేఎంసీ కమిషనర్‌ అభిషేక్‌ అగస్త్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్‌ కార్యదర్శివర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాసరావు, ఎస్‌.నవీన్‌రెడ్డి, భూక్య శ్రీనివాసరావు, బత్తిని ఉపేందర్‌, పత్తిపాక నాగసులోచన, 35వ డివిజన్‌ కార్పొరేటర్‌ ఎల్లంపల్లి వెంకట్రావు, బజ్జూరి రమణారెడ్డి, షేక్‌ సైదులు, జె.వెంకన్నబాబు, కూరపాటి శ్రీను, సీహెచ్‌ వీరభద్రం, షేక్‌ హిమామ్‌, రంజిత్‌ తదితరులు పాల్గొన్నారు.

### సంక్షిప్త సమాచారం..

**● మిర్చికి .25వేల మద్దతు ధర చెల్లించాలి**

**తిరుమలాయపాలెం:** అధిక పెట్టుబడులు పెట్టి సాగుచేస్తున్న మిర్చి పంటకు ప్రభుత్వం రూ.25వేల మద్దతు ధర ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్‌) ప్రజాపంథా మాస్‌లైన్‌ పాలేరు డివిజన్‌ కార్యదర్శి బందెల వెంకయ్య డిమాండ్‌ చేశారు. గురువారం మండలంలోని తెట్టెలపాడులో రైతుల మిర్చి పంటను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అదే విధంగా పత్తి పంటకూ క్వింటాకు రూ.10వేలు మద్దతు ధర కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమ్మకోమటి నాగేశ్వరరావు, తిమ్మిడి హన్మంతరావు, సోమనపల్లి వెంకటేశ్వర్లు, గొడుగు విజయ్‌, పుసులూరి గిరిబాబు, తుపాకుల నాగేశ్వరరావు, దోరేపల్లి నాగయ్య, అంగడి నరేందర్‌, పుసులూరి వెంకటయ్య, తుపాకుల సైదులు, దేవరశెట్టి నరసయ్య పాల్గొన్నారు.

**● యాదవులు ఐక్యంగా ఉద్యమించాలి**

**కూసుమంచి:** సమస్యల పరిష్కారానికి యాదవులు ఐక్యంగా ఉద్యమించాలని అఖిల భారత యాదవ మహాసభలో వక్తలు పిలుపునిచ్చారు. గురువారం కూసుమంచిలో జరిగిన సమావేశంలో యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షుడు మేకల మల్లిబాబు యాదవ్‌ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులు తమ సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, చైర్మన్లు చిలకల వెంకటనర్సయ్య, నాగ సీతారాములు, సైదులు, పోలేపల్లి నర్సయ్య, చిత్తారు సింహాద్రి, వాకదాని పుల్లారావు, పుచ్చకాయల వీరభద్రం, విజయలక్ష్మి, బారి నాగేశ్వరరావు, కె.రాము పాల్గొన్నారు.

**● మాల ఉపకులాలకు తీవ్ర అన్యాయం**

**ఖమ్మం మామిళ్లగూడెం:** ఎస్సీ వర్గీకరణలో మాల ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని మాల మహానాడు ఉమ్మడి ఖమ్మం జిల్లాల ఇన్‌చార్జ్‌ దామల్ల సత్యనారాయణ ఆరోపించారు. గురువారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జనాభా లెక్కలు అవి నమ్మశక్యంగా లేవని, మాల, మాదిగ ఉపకులాలు ఐక్యంగా ఉండాలే గాని రిజర్వేషన్ల పేరుతో విడిపోవడానికి కాదన్నారు. ఈ సమావేశంలో జాతీయ అధికార ప్రతినిధి గొట్టేముక్కల శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

**● బస్సు సర్వీస్‌ కొనసాగించాలని ఆందోళన**

**కామేపల్లి:** ఖమ్మం-గాదెపాడుకు నిలిపివేసిన ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను వెంటనే పునరుద్ధరించాలని ఊట్కూర్‌ గ్రామస్తులు గురువారం ఆందోళన వ్యక్తం చేశారు. గాదెపాడు బస్సు సర్వీస్‌ కొనసాగించాలని డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్‌ మదార్‌సాబ్‌, శ్రీను, రామారావు, రాజు, సురేశ్‌ పాల్గొన్నారు.

**● కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం**



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

**కూసుమంచి:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మోసపూరిత హామీలను నిరసిస్తూ గురువారం కూసుమంచిలో యూత్‌ కాంగ్రెస్‌ ఆధ్వర్యాన కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా యూత్‌కాంగ్రెస్‌ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ మాట్లాడుతూ.. కేంద్రం బడ్జెట్‌లో రాష్ట్రానికి వివక్ష చూపి, నిధుల కేటాయింపులో అన్యాయం చేసిందన్నారు. పార్టీ కాంగ్రెస్‌ పార్టీ నేతలు బానోత్‌ కిరణ్‌కుమార్‌, వినయ్‌కుమార్‌, బెల్లి శ్రీశైలం, యడవెల్లి నాగరాజు, వీరబాబు, బెల్లకొండ కిరణ్‌, చెన్ను వెంకటరమణ, శ్రీకాంత్‌, సైదులు తదితరులు పాల్గొన్నారు.

**● సీఎం, మంత్రుల ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం**

**కామేపల్లి:** కాంగ్రెస్‌ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా గురువారం మండలంలోని కొత్తలింగాలలో మండల కాంగ్రెస్‌ పార్టీ ఆధ్వర్యాన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలుపుతూ వారి ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, పీఏసీఎస్‌ చైర్మన్లు ధనియకుల హన్మంతరావు, పుచ్చకాయల వీరభద్రం, నాయకులు రమేశ్‌బాబు, లక్ష్మయ్య, సత్యనారాయణ, అనురాధ, బాన్‌సింగ్‌, మల్లయ్య, వేణు, లక్ష్మీనారాయణ, ఉపేందర్‌, ప్రేమ్‌కుమార్‌, శ్రీను పాల్గొన్నారు.

**● మాజీ ఎమ్మెల్యే పరామర్శ**

**కామేపల్లి:** మద్దులపల్లి గ్రామానికి చెందిన మెట్టు భిక్షారెడ్డి, శోభనబోయిన సైదులు ఇటీవల మృతి చెందగా గురువారం ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్‌ హరిప్రియానాయక్‌ మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆమె వెంట సామా మోహన్‌రెడ్డి, ఆంతోటి అచ్చయ్య, కాత్రాల రాంబాబు, మల్లెంపాటి శ్రీనివాసరావు, వడియాల కృష్ణారెడ్డి, బోడేపూడి వీరప్రతాప్‌, మూడ్‌ కృష్ణప్రసాద్‌నాయక్‌, పుచ్చకాయల బాబు, అజ్మీరా రాజునాయక్‌, తదితరులు పాల్గొన్నారు.

**● డాక్టరేట్‌ గ్రహీతకు సన్మానం**

**ఖమ్మం మామిళ్లగూడెం:** ఇటీవల డాక్టరేట్‌ పొందిన ఖమ్మంకు చెందిన కొరిపల్లి శ్రీనివాస్‌కు గురువారం హైదరాబాద్‌ బషీర్‌ బాగ్‌ ప్రెస్‌క్లబ్‌లో మాదిగ సంఘాల ఆధ్వర్యాన ఘనంగా సన్మానించాయి. మాదిగ సంఘాల బాధ్యులు జన్ను కనకరాజు, ఇటిక రాజు, లాయర్‌ మల్లన్న, సంగీతం రాజలింగం, చిట్టి పోగు ఆధ్వర్యాన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల బాధ్యులు, నాయకులు బాలరాజు, బోయ వెంకటరమణ, నాంపల్లి సురేష్‌, అయినవోలు బాలకృష్ణ, కొమ్ము కృష్ణ, నాంపల్లి ప్రమోద్‌, శ్రీకాంత్‌, జన్ను సాయితేజ పాల్గొన్నారు.